01ATP11FF.qxd:01ATP11FF.qxd 01/01/01 6:40 AM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 12 సెప్టెంబర్ 2022 పేజీలు : 04

# ఘోర రోడ్డు ప్రమాదం



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఇన్నోవా కారు



బస్సు ముందు భాగం దెబ్బతిన్న దృశ్యం



ప్రమాదం వద్ద బందువుల ఆక్రందనలు

- ఆర్‌టీసీ బస్సును ఢీకొన్న ఇన్నోవా కారు
- ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి
- ముగ్గురి పరిస్థితి విషమం, ముగ్గరికి స్వల్ప గాయాలు

**తలుపుల,సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**
మండల పరిదిలోని బట్రేపల్లి సమీపంలో గల రెక్కమాను క్రాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.కదిరి నుండి పులివెందుల గండి కోటకు విహారయాత్రకు వెళ్తున్న ఒకే కుటుంబానికి చెందిన వారు ఇన్నోవా కారులో కలిసి వెళ్తుండగా రెక్కమాను వద్ద ఎదురుగా వస్తున్న ఆర్,టీ,సీ బస్సు ను ఢీ కొనడంతో ఇద్దరు మృతి చెందగా,ముగ్గరి పరిస్థితి విషమం కావడంతో బెంగుళూరుకి తరలించారు.స్వల్ప గాయాలెన వారిని కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.వివరాలలోకి వెళితే కదిరి పట్టణం 24వ వార్డుకు చెందిన 10మంది విహార యాత్రకు కడప జిల్లా గండికోటకు వెళ్తుం డగా తలుపుల మండలం బట్రేపల్లి సమీపంలోని రెక్కమాను క్రాస్ వద్ద పులి వెందుల నుండి కదిరికి వస్తున్న ఆర్,టీ,సీ బస్సు ను ఢీ కొనడంతో తహాశిన్(10), సల్మా (20) అక్కడికక్కడే మృతి చెందగా ముగ్గురు సఫా, అహమ్మద్, హుస్సేన్‌కు తీవ్ర గాయాలు కావడంతో బెంగుళూరుకు తరలించారు. మిగతా వారికి స్వల్ప గాయాలు కావడంతో కదిరి ప్రభుత్వా సుపత్రికి తరలించారు. మృతి చెందిన వారిని పోష్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్,ఐ మగ్బుల్‌బాష తెలిపారు.

# పేదల జీవితాలలో వెలుగులు నింపడమే ప్రభుత్వ ధ్యేయం



ఇందిరమ్మకాలనీలో గడప,గడపకు ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని వృద్దులను పలకరిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్



ఇంటివద్దకే వెళ్లి ప్రభుత్వం ఇచ్చిన నవరత్నాలపై ప్రజలకు వివరించి వివరాల కరపత్రాలను అందజేస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**
పేదల జీవితాలలో నవరత్నాల వెలుగులు నింపి, వారు కూడా అందరిలాగే సమాజంలో బాగుపడాలని ఎన్ని కష్టాలు ఎదురైనా మానిఫెస్టోలో హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు.

అదివారం పట్టణంలోని ఇందిరమ్మకాలనీలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశులు, వైస్ చైర్మన్ జయం ఫణీంద్ర, కౌన్సిలర్లుతో కలసి గడప,గడపకు ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పేదల ఇంటి గుమ్మాలకే వెళ్లి అవ్వ,తాతలన అప్యాయంగా పలకరిస్తూ అవ్వా వృద్ద్యాప్య పెన్షన్ వస్తోందా..? అని పలకరిస్తే అ.. వస్తోందమ్మా, అని సమాధానమిస్తే, అ పెన్షన్ ఎవరు పంపుతున్నారో తెలుసా అని అడిగితే ఇంకెవరు మా పెద్దకొడుకు జగన్‌బాబు పంపుతున్నా డంటూ సమాధానమిస్తుంటే వెంటవచ్చిన నాయకులు, కార్యకర్తలు హర్షధ్వనాలు చేస్తున్నారు. ఓటు ఎవరికంటే జగన్‌బాబు ఫ్యాను గుర్తుకే ఓటు వేస్తామని చెబుతుంటే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని మంత్రి సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఇలాగే ప్రతి ఇంటికి వెళ్లి అ ఇంటికి నవరత్నాల పథకాల వల్ల ఎంత డబ్బులు నేరుగా ఖాతాల్లో జమ అయ్యాయో వివరించే సచివాలయ కరపత్రాలను ప్రజలకు చూపించి అందిన తీరును వివరిస్తున్నారు. ఏదైనా సాంకేతిక లోపాల కారణంగా ఏ పథమైనా అందలేకపోతే వెంటనే పరిశీలించాలని మంత్రి అదేశిస్తున్నారు. అనంతరం సచివాలయాన్ని కూడా అకస్మికంగా తనిఖీ చేసి, పనిచేస్తున్న తీరును, రికార్డులను పరిశీలించారు. మంత్రి తమ కాలనీకి వస్తున్నారని తెలిసి అ కాలనీ వైకాపా నాయకులు బాణసంచాపేల్చి సందడి చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారుతమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ బిక్కి నాగలక్ష్మి, కో-అప్షన్ సభ్యుడు అప్‌జల్,తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన సినీ తారల క్రికెట్

## - భారీగా తరలి వచ్చిన అభిమానులు









**అనంతపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో**
స్థానిక పిటిసి గ్రౌండ్‌లో సిసిసి-2022 సినీ తారల క్రికెట్ మ్యాచ్ అనంతవాసులను అలరించింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు సిసిసి వ్యవస్థాపకులు షకీల్ షఫి ఆధ్వర్యంలో తారలంతా ప్రముఖ నటులు కృష్ణం రాజు మృతికి నివాళులు అర్పించి ఆయనను స్మరించుకున్నారు. అనంతరం ఉదయం కొంత ఆలస్యంగా ప్రారంభమైన మ్యాచ్ సాయంత్రం వరకు ఎంతో ఉత్కంఠతగా ఒకసాగింది. ఒక్కసారి గాని వారంకిగాని చెందిన సినీ నటులు బుల్లితెరకు చెందిన పలువురు నటులు క్రికెట్ మ్యాచ్ ఆడటానికి రావడంతో అభిమానులు వీక్షకులు పెద్ద ఎత్తున పిటిసి ప్రాంగణానికి చేరుకున్నారు. సిసిసి రెడ్‌గ్రూపుకు ఓంకార్ కెప్టెన్‌గా వ్యవహరించగా బ్లూ గ్రూపుకు ఆదర్శ కెప్టెన్‌గా వ్యవహరించగా బ్లూ గ్రూప్‌కు ఆదర్శ కెప్టెన్‌గా వ్యవహరించారు. రెడ్ టీంపై బ్లూ టీం ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. గ్రూప్‌కు చెందిన విశ్వనాథ్ 28 బంతులకు 71 పరుగులతో అందరినీ ఆకట్టుకున్నాడు.

**ఆకట్టుకున్న నృత్యాలు, పాటలు :**

క్రిసెంట్‌క్రికెట్ కప్ చైర్మన్ షకిల్‌షఫి ఆద్వర్యంలో స్థానిక పిటిసిలో జరిగిన సినీ తారల క్రికెట్‌మ్యాచ్‌సందర్భంగా సినీ కళాకారులు చేసిన నృత్యాలు, డ్యాంసులు, సినీ పాటలు సభికులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా సినీ పాటలు యువతను ఉర్రూతలూగించాయి. సినీ తారల క్రికెట్ మ్యాచ్‌ను తొలుత హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసిం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, అనంతపురం వైసీపీ లీడర్ అనంతచంద్రారెడ్డి, అనంతపురం టౌన్‌బ్యాంకు మాజీ అధ్యక్షులు జెఎల్ మురళీ, టీడీపీ నాయకులు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, ఉన్నం మారుతి చౌదరి, రాయల్ మురళీ తదితరులు హాజరయ్యారు. రాష్ట్రస్థాయి పోలీసు అడిషనల్ ఐజి సంజయ్ దంపతులు హాజరై సినీ తారల క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనడం విశేషం. అనంతపురం ఇన్‌చార్జ్ డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ట్రాఫిక్ డిఎస్పీ ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో సిఐలు జాకీర్, మురళీధర్‌రెడ్డి, కత్తి శ్రీనివాసులు తదితర సిఐలు, ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. సినీ తారల క్రికెట్ సందర్భంగా సినీ తారలు స్టేడియంలో అటూ ఇటు తిరిగి క్రీడాకారులను, యువతను ఉత్సాహ పరిచారు.

**కృష్ణంరాజు మృతికి సంతాపం :**

సినీ నటుడు కృష్ణంరాజు మృతి సందర్భంగా సినీ తారల క్రికెట్ మ్యాచ్ ప్రారంభంలోనే స్టేడియంలో హాజరైన యువతీ, యువకులు, క్రీడాకారులు రెండు నిమిషాలు లేచి మౌనంపాటించి కృష్ణమరాజు మృతికి సంతాపం వ్యక్తం చేశారు. సినీ చరిత్రలో కృష్ణంరాజు చేసిన సేవలను కొనియాడారు.





# పక్క మండలాలకు పరుగులు తీయాల్సిందే..!

- నెట్ సౌకర్యం లేక నిరుపయోగంగా వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు
- నెట్ కావాలంటే మొబైల్ కనెక్ట్ చేసుకోవాల్సిందే
- అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాల్లోను ఇదే దుస్థితి
- జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు పట్టించుకోని ఫైబర్‌నెట్ అధికారులు



నిరుపయోగంగా ఉన్న వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు

**నల్లమాడ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త,**
వీడియో కాన్ఫరెన్స్(వీసీ) అంటే మండల అధికారులు పక్క మండలాలకు పరుగులు తీయాల్సిన దుస్థితి నెలకొంది. స్థానిక తహాశీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో వీసీ పరికరాలున్నాయి. గతంలో ఇక్కడినుంచే అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాలు పంచుకునేవారు. యేడాదిన్నర క్రితం నూతన రైల్వే లైన్, బ్రిడ్జీ నిర్మాణంలో భాగంగా ముదిగుబ్బ మండలం మలకవేమల క్రాస్ వద్ద ఫైబర్ నెట్ వైర్లు ఎగిపోయాయ. అప్పటి నుంచి నల్లమాడ మండలానికి నెట్ సౌకర్యం లేకుండాపోయిది. దీంతో వీసీకి హాజరు కావాంటే మండల అధికారులు 20 కిలో మీటర్ల దూరంలోని ఓడిచెరువు లేదా జిల్లా కేంద్రం పుట్టపర్తి వెళ్లాల్సి వస్తోంది.

**నెట్ కోసం మొబైల్ వాడాల్సిందే ;**
మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాల్లో అధికారులు, సిబ్బంది తమ సొంత మొబైల్‌లో నెట్ కనెక్ట్ చేసుకొని కంప్యూటర్, ట్యాపులలో ఆన్‌లైన్ విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తులు అప్‌లోడ్ చేయడం, ఈకేవైసీ, రోజువారిగా ఉపాధి కూలీల బిల్లుల నమోదుకు మొబైల్ ఫోన్‌లో నెట్ కనెక్ట్ చేసుకొని కంప్యూటర్, ట్యాపులలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తులు అప్‌లోడ్ చేయడం, ఈకేవైసీ, రోజువారి ఉపాధి కూలీల బిల్లులు నమోదు తదితర ఎన్నో కార్యక్రమాలు కంప్యూటర్ ఆన్‌లైన్ చేయాల్సి ఉంది. మండలంలో ప్రైవేట్ నెట్ వర్క్ సేవలు అంతంతమాత్రంగా ఉండి నెట్ కనెక్ట్ కాకపోవడంతో సిబ్బంది నానా తంటాలు పడుతున్నారు.

**పట్టించుకోని కాంట్రాక్ట్ అధికారులు;**
రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు నెట్ సౌకర్యం కల్పించే కాంట్రాక్టను ఏపీ ఫైబర్ నెట్ దక్కించుకున్నట్లు సమాచారం. మండల అధికారుల వి జ్ఞప్తి మేరకు నల్లమాడ మండలానికి ఫైబర్ నెట్ సౌకర్యం పునరుద్ధరించాలని జిల్లా ఉన్నతాధికారులు ఏపి ఫైబర్ నెట్ అధికారులను ఆదేశించినా వారు పట్టించుకోలేదన్న ఆరోపణలున్నాయి. రేపు, మాపు అంటూ యేడాదిన్నరగా కాలయాపన చేస్తున్నట్లు మండల అధికారులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి కురుమాల లేదా పుట్టపర్తి నుంచి అయినా మండలానికి నెట్ సౌకర్యం కల్పించాని అధికారులు, ఇబ్బంది కోరుతున్నారు.

## యధేచ్చగా పెన్నహోబిళం

# ఆలయ భూముల ఆక్రమణలు..!



పెన్నహోబిళం దేవస్థానానికి చెందిన అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కనగల భూమిని శుభ్రం చేయించిన దృశ్యం

-ఎవరుపడితేవారు కొండ గుట్టలను చదువు చేసుకొంటున్న వైనం
-తాజాగా జాతీయ రహదారి పక్కన 10 ఎకరాల మేర భూమి చదును
-అన్నీ తెలిసీ పట్టించుకోని ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి

**ఉరవకొండ, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**
జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన ఉరవకొండ మండలం పెన్నహోబిళంలోగల శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయ భూములు యధేచ్ఛగా ఆక్రమణలు, అన్యాక్రాంతానికి గురవుతున్నాయి. పలుకుబడి కల్గిన వారు అనుకున్నదే తడువుగా తమకు ఇష్టమొచ్చినచోట ఆలయ భూముల కొండ గుట్టలను బహిరంగంగానే జేసీబీలు పెట్టి చదును చేయించి ఆక్రమించుకోవడం జరిగిపోతోంది. ఆపై ఆలయ అధికారులను సంప్రదించి వారిని ప్రసన్నం చేసుకొని తాము ఆ భూముల్లో సాగులో ఉన్నట్లు గుత్త కట్టి తమ ఆధీనంలోకి తీసుకోవడం ఇక్కడ షరా మామూలే అన్నచందంగా కొనసాగుతోంది. ఆలయ భూములు కొందరు రాజకీయ నాయకులు కూడా పదుల ఎకరాలను తమ హస్తగతం చేసుకొని బినామీ పేర్లతోనో కుటుంబ సభ్యుల పేర్లతోనే లీజులు రాయించుకొంటున్నారు. వివరాల్లోకి వెళితే...

పెన్నహోబిళం శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయానికి వేలాది ఎకరాల మాన్యం భూములు ఉన్నా వాటి ద్వారా వచ్చే ఆదాయం మాత్రం అంతంత మాత్రమేనని చెప్పాలి. వర్షాధారమైన భూములతోపాటు నీరు పారే భూముల్లోనూ పంటలు సరిగ్గా పండలేదని అనేకమంది ఆలయానికి సక్రమంగా గుత్తలు కట్టకుండా గుప్తాధిపత్యాన్ని చలాయిస్తూ వస్తున్నారు. అధికారులు గుత్తలు సరిగ్గా కట్టని భూములను వేలం వేయాలని ప్రయత్నిస్తే రాజకీయ నాయకులతో ఒత్తిడి తెచ్చి వేలాలు జరుగకుండా చూసుకోవడం, ఒకవేల వేలం జరిగినా ఇతరులు వేలంలో పాల్గొనకుండా బెదిరింపులకు పాల్పడటం జరుగుతోంది. ఒకసారి భూమిని లీజుకు తీసుకున్నట్లు రాయించుకుంటే చాలు తరతరాలపాటు ఆ భూములు వారి కుటుంబ ఆస్తులుగా మారిపోతున్నాయి. దీంతో ఆలయానికి చెందిన భూములను రాజకీయ నాయకులు, పలుకుబడి కల్గినవారు అవకాశమున్నచోట తమ ఆధీనంలోకి తెచ్చుకొంటున్నారు. కొందరైతే తమ సొంత ఆస్తి అన్నట్లు విక్రయించిన దాఖలాలు లేకపోలేదు. ఈ క్రమంలోనే ఇటీవల పెన్నహోబిళ క్షేత్రానికి కూతవేటు దూరంలోని అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కనున్న నిన్నా మొన్నటి వరకు రాళ్లగుట్టలు, పిచ్చిమొక్కలతో నిండిపోయిన దాదాపు 10 ఎకరాల మేర భూమిని జేసీబీలు పెట్టి కొందరు చదును చేయించుకున్నారు. జేసీబీలను పెట్టి భూమిని చదును చేసుకునే కార్యక్రమం కళ్లముందరే పూర్తీ అయినా అధికారులు, ధర్మకర్తల మండలి చూసీచూడనట్లు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. ఇలా ప్రధాన రహదారికి పక్కనగల భూములు ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోకి వెళుతున్నా ఎందుకు స్పందించడంలేదని ఆలయ భూములు, ఆక్రమణలకు, అన్యాక్రాంతానికి గురికాకుండా చూసుకోవాల్సి బాధ్యత వారిపై లేదా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ఆలయం చుట్టూ ఉన్న విలువైన భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లగా ఉన్న కాస్తోకూస్తో భూములను కూడా ఇప్పుడు కాపాడుకోకపోతే భవిశత్తు ఆలయ అభివృద్ధిలో భాగంగా పార్కులు, ఇతరత్రా పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సి వచ్చిన సమయంలో ఇబ్బందులు పడక తప్పదని స్పష్టమౌతోంది.

02ATP11.qxd:02ATP11.qxd 01/01/01 6:35 AM Page 1



# జిల్లాలో అధిక వర్షాలు

-రైతుల పాలిట శాపం మారాయి

-ఆర్బాటంగా ఏర్పాటు చేసిన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు ఎందుకు

-పంట నష్టం అంచనాపై ప్రత్యేక బృందాలను ఎందుకు ఏర్పాటు చేయలేదో

- మాజీ మంత్రి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు కాలువ శ్రీనివాసులు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గంటౌన్, సెప్టెంబర్ 11 ( ప్రభాతవార్త)**

అనంతపురం జిల్లాలో భారీ వర్షాలు కురువడంతో రైతులు సాగు చేసుకున్న పంటలు పూర్తిగా దెబ్బతిని తీవ్ర నష్టం వాటిల్లిందని వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయని రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం రాయదుర్గం పట్టణంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రకృతి శాపానికి మానవ తప్పిదాలు తోడై అన్నదాతను నిలువెల్లా ముంచేశాయన్నారు. రైతుల పట్ల పాలకులు నిర్ధయగా వ్యవహారించడం వల్ల నష్టం అమాంతంగా పెరిగిపోయిందన్నారు. వేదవతి హాగరి నదికి బిటి ప్రాజెక్టు నుంచి పెద్ద ఎత్తున నీటిని వదలడం, సదరు సమాచారాన్ని ముందస్తుగా దిగువ గ్రామాల రైతులకు చేరవేయకపోవడం యంత్రాంగం నిర్లక్ష్యానికి పరాకాష్టి అని మండిపడ్డారు. కర్ణాటకలో కురిసిన భారీ వర్షాల వల్ల వేదవతి, హాగిరి, పెన్నా నదులకు వరద పోటెత్తడంతో వేల ఏకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదని ఆయన విమర్శించారు. ప్రజా ప్రతినిధులు బాధ్యతలు విస్మరించారన్నారు. బొమ్మనహాల్, కనేకల్లు మండలాల్లో రైతుల తీవ్ర ఇబ్బందులు పడుతూ బాధలో ఉన్నారన్నారు. అధిక వర్షాలతో నీటి మునిగిన పంట పొలాలను పరిశీలించడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరూ రాలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారన్నారు. గ్రామ స్థాయిలో ఆర్బాటంగా ఏర్పాటు చేసిన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు రైతులకు ఎందుకు ఉపయోగపడటం లేదని జగన్మోహన్‌రెడ్డిని ప్రశ్నించారు. వ్యవసాయం సంక్షోభంలో ఉన్నప్పుడు రైతుకు కష్టం వచ్చినప్పుడు పనికిరాని రైతు భరోసా కేంద్రాలు ఎందుకని కాలవ నిలదీశారు. దాదాపు 15 రోజులుగా వస్తున్న భారీ వరదలకు రాయదుర్గం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పంట నష్టం సంభించిందన్నారు. పత్రికా కథనాల ద్వారా, రైతుల నుంచి సేకరించిన సమాచారం ప్రకారం ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు రూ. 500 కోట్ల పంట నష్టం వాటిల్లినట్లు స్పష్టం అవుతోందనానరు. వందేళ్ల చరిత్రలో ఓ పక్క వేదవతి, మరో వైపు పెన్నా నదులు ఉగ్రరూపం దాల్చడంతో సుమారు 70 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగి ఉంటుందన్నారు. కేవలం వేదవతి వరద వల్లే వంద కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. భారీ విపత్తు సంభవించినప్పుడు యుద్ధ ప్రాతిపాదికన ఎన్ని ఎకరాల్లో ఎంత పంట నష్టం జరిగిందో అంచనా వేయడానికి ప్రత్యేక బృందాలను ఎందుకు ఏర్పాటు చేయలేదని కాలవ శ్రీనివాసులు ఘాటుగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇంత నిర్లక్ష్యమైన యంత్రాంగాన్ని , ప్రజా ప్రతినిధులను తానెప్పుడూ చూడలేని దుయ్యబట్టారు. రైతల పట్ల అధికారులు ప్రజా ప్రతినిధులు బాధ్యతారహితంగా వ్యవహారిస్తున్నారన్నారు. సుంకన్న అనే రైతు బెంగళూరు నగరంలో కాయ కష్టం చేసి సంపాదించిన రూ. 50 వేలతో పెట్టిన వేరుశనగ మొత్తం నీట మునిగిందని, తనకు ఆత్మహత్యే శరణ్యమని బోరున విలపించాడని కాలవ ఆవేదన చెరందారు. ఈ దుర్మార్గమైన వైసీపీ ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ పోరాడి రైతుకు న్యాయం చేస్తామని భరోసా కల్పిస్తామన్నారు. మరో మహిళ రైతు ఆమెకున్న 6 ఎకరాల్లో నాలుగు ఎకరాలు టమోటా, మిగతి రెండు ఎకరాల్లో బెండ సాగుచేసిందన్నారు. వరదలు వస్తాయని అధికారులు ముందే గ్రామాల్లో దండోరా వేసి హెచ్చరించి ఉంటే చేతికొచ్చిన టమోటా పంటను కోసుకునేదానిననీ అంప ఆవేదన చెందిందన్నారు. యాభై ఇళ్లకు ఒక వాలంఈర్ రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయని గర్వాంగా చెప్తున్న వైసీపీ ప్రభుత్వం, ఎండదకు రైతుల్ని ముందే అ ప్రపమత్తం చేయలేదన్నారు. ఇంత నష్టం వాటిల్లినా ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఎందుకు రైతులకు భరోసా కల్పించడం లేదని ప్రశ్నించారు. సాంకేతిక అంశాలను పరిగణలోకి తీసుకోకుండా పంట నష్టం అంచనా వేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. కరువుకు నిలమైన అనంతపురం జిల్లాలో భారీ వరదల వల్ల సంభవించిన విపత్తు నుంచి రైతాంగాన్ని కాపాడటానికి వ్యవసాయ శాఖ మంత్రి కాకని గోవర్ధన్‌రెడ్డి జిల్లాలో పర్యటించాలని డిమాండ్ చేశారు. వరదలతో నష్టపోయిన వేరుశనగ పంటకు ఎకరాలకు రూ. 30 వేలు , పత్తికి రూ. 40 వేలు, ఉల్లికి రూ. 30 వేలు ఆర్థిక సాయం ప్రకటించాలని కాలవ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు ఉపాధ్యక్షుడు కాట వెంకటేసులు, మండల కన్వీనర్ కురుబ హనుమంతు, జిల్లా వాణిజ్య సెల్ అధ్యక్షులు గాజుల వెంకటేసులు, జిల్లా అధికారప్రతినిధి పొరాళ్ల పురుషోత్తం, జిల్లా బిసి సెల్ అధికార ప్రతినిధి పొరాళ్ల సురేంద్ర, నియోజకవర్గ మూనార్టీ సెల్ అధ్యక్షుడు కడ్డిపూడి మహబూబ్‌బాషా, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు పూజారి తిప్పయ్య, నాయకులు తిప్పేస్వామి, వై. వెంకటేసులు, కరెన్న ఏటూరి కుమార్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంలో చంద్రబాబు ఓటమి ఖాయం

-ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



పుట్టపర్తితాండాలో గిరిజనులతో కదం తొక్కుతున్న ఎమ్మెల్యే

**పుట్టపర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

చిత్తూరు జిల్లా కుప్పంలో సైతం చంద్రబాబు నాయుడు ఓటమి ఖాయమని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి జోష్యం చెప్పారు. ఆదివారం పుట్ట పర్తి మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంతి గ్రాం బడేనాయక్ తాండా, గోనేనాయక్ తాండా, బీడుపల్లి బిసి కాలనీలలో గడపగడపకు వైసిపి ప్రభుత్వం కార్యక్ర మంలో పాల్గొన్నారు. తాండా వాసులు తమ సంస్కృతి సాంప్రదాయాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ వైసిపి ప్రభుత్వం సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరిన విషయాన్ని వారితో పంచుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు తన ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పంలో సైతం ఓడిపోవడం ఖాయమన్నారు. రాజకీయంగా జగన్ ఎదుర్కోనలేక కుయుక్తులు పన్నుతున్నారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందన్నందునే ఈ కుతంత్రాలు పన్నుతున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాయల వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టారని, తద్వారా ప్రజల అవసరాలు 100% తీరుతున్నాయన్నారు. దేశం మొత్తం ఎపివైపు చూస్తోందని, అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలతో తమ ప్రభుత్వం దూసుకెళుతోందన్నారు. చంద్రబాబు హయాంలో ఇళ్ళు, పింఛన్లు, ప్రభుత్వ పథకాలు మంజూరు చేయాలంటే రూ.5 వేల నుండి రూ.50 వేల వరకు జన్మభూమి కమిటీల ద్వారా దోచుకున్నారని, దేశంలో మరే ఇతర రాష్ట్రంలో లేని విధంగా విద్యావ్యవస్థను సమూలంగా మార్పు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఇటువంటి అభివృద్ధి, సంక్షేమ రథసారథి వై.ఎస్.జగన్‌ను టిడిపి ఎదుర్కోనలేకఅన్న క్యాంటీన్ల సంకుచిత రాజకీయాలు లేవనెత్తుతున్నారని, జన్మదినోత్సవం నాడు, వర్ధంతి నాడు చేసే అన్నదానంలా అన్న క్యాంటీన్‌ల పేరుతో జగన్‌పై బురదజల్లే రాజకీయాలకు చంద్రబాబు పూనుకున్నారన్నారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్, అతని భార్యకు గాయాలు

-ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో ప్రమాదం

**ఉరవకొండ, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆర్టీసీ డ్రైవర్ ఓబయ్య, అతని భార్య లక్ష్మి

వజ్రకరూరు మండలం హోతూరు గ్రామంవద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉరవకొండ ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న ఓబయ్య, అతని భార్య లక్ష్మి తీవ్రంగా గాయపడ్డారు. బాధితుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...ఉదయం ఓబయ్య తన భార్య లక్ష్మితో కలిసి ఒక కార్యం నిమిత్తం తన ద్విచక్రవాహనంలో గుంతకల్లుకు బయలు దేరారు. అయితే వారి ద్విచక్రవాహనం హోతూరు గ్రామంవద్ద ఉన్నఫలంగా అదుపుతప్పడంతో ఒక్కసారిగా కిందపడిపోయి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 వాహనంలో ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఓబయ్య పట్టణంలోని లాలుస్వామి పీర్లగుడి కాలనీలో జీవిస్తున్నారు.

## రాయంపల్లిలో పారిశుద్ధ్య పనులు, జంగిల్ క్లియరెన్స్

-పనులను పర్యవేక్షించిన సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి



జేసీబీతో రాయంపల్లిలో పారిశుద్ధ్య పనులు చేయిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య చర్యలు, జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమాలు కొనసాగాయి. సర్పంచ్ సుజాత ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి మహేష్ పర్యవేక్షణలో ఉదయం గ్రామంలోని వివిద కాలనీల్లో వర్షపునీరు, మురికినీరు నిల్వవున్నచోట గరుసుమట్టి వేయించి జేసీబీతో చదును చేయించారు. పలుచోట్ల ఏపుగా పెరిగిన ముళ్ల చెట్లు, పిచ్చి మోక్కలను తొలగించి రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామంలో సీజినల్ వ్యాధులు ప్రబలకుండా ముందుజాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందని సర్పంచ్ సుజాత వివరించారు.

## చంద్రబాబు కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు తగదు

- మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు



నరసింహారాజు

**మడకశిరటౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి యువనాయకుడు నారా లోకేష్‌బాబు మీద కొడాలి నాని చేసిన వ్యాఖ్యలను మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రజెంట్ కౌన్సిలర్ నరసింహారాజు ఖండించారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో కౌన్సిలర్ నరసింహారాజు మాట్లాడుతూ.. మాజీ మంత్రి కొడాలి నానిని ప్రజలు త్వరలోనే బుద్ది చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. ఎంగిలి మెతుకులకు ఆశపడేది కొడాలి నాని అని ఆయన తెలిపారు. చంద్రబాబు కుటుంబ సభ్యులపై నాని చేసిన వ్యాఖ్యల పట్ల అన్ని రాజకీయ పక్షాలు తీవ్రంగా ఆలోచించాలని కోరారు. చంద్రబాబు బిక్షతో ఎమ్మెల్యే నాని గత చర్తిరమర్చిపోకూడదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విధించే ఎంగిలి మెతుకులకు ఆశపడి బ్రతకటం ఒక నానికే చెల్లిందన్నారు. కొడాలి నాని ఎప్పుడూ అదే నీచమైన భాష, ఒక ప్రజా ప్రతినిధికి ఉండవలసిన లక్షణాలలో ఒక్కటైనా నీకు ఉందా కొడాలి నాని అని ప్రశ్నించారు. ఇప్పటికైనా బుద్ది తెచ్చుకుని మనం ఒక సమాజంలో బతుకుతున్నామని గుర్తు తెచ్చుకుని ఇకనైనా బూతులు అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని, రాబోయే ఎన్నికల్లో నీకు ప్రజలు ఓట్లతో సమాధి చేయడానికి సిద్దంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు.

## పశువులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం

-దాదాపు 800 పశువులకు గొంతువాపు వ్యాధి నివారణ టీకాలు

**ఉరవకొండ, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**



పశువులకు వ్యాక్సినేషన్ నిర్వహిస్తున్న దృశ్యం

**వార్త ప్రభావం**

మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలో ఆదివారం పశువులకు వాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. 'రాయంపల్లిలో వింత వ్యాధితో మృతి చెందుతున్న పశువులు' అన్న శీర్షికన 'వార్త'లో ప్రత్యేక కథనం వెలువడటంతో పశుసంవర్ధకశాఖ అధికారులు స్పందించారు. ఉరవకొండ మండలానికి ఇంచార్జ్ బాధ్యతలు నిర్వహిస్తున్న విడపనకల్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్ బృందం ఉదయం గ్రామానికి చేరుకొని పశువుల మృతికిగల కారణాలను బాధిత రైతులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం దాదాపు 800 పశువులకు గొంతువాపు వ్యాధి నివారణకు ముందస్తుగా హెచ్‌ఎస్ వ్యాక్సిన్ అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్‌కుమార్ 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గుంతలు, కుంటల్లో నిల్చున్న కలుషిత నీటిని పశువులు తాగడంవల్ల హాని కలిగించే పరాన్నజీవులు పశువుల శరీరంలోకి చేరి తీవ్ర ప్రభావం చూపుతుండటం ద్వారా రెండు మూడు గేదెలు మృతి చెందినట్లు ప్రాథమికంగా నిర్ధారణైందన్నారు. వ్యాక్సినేషన్ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గంకు మూడు లయన్స్‌క్లబ్ అవార్డులు

-స్టార్ అఫ్ ద క్లబ్ అవార్డు అందుకున్న పగడాల మల్లికార్జున

-హాంగర్ అవార్డు అందుకున్న "దుర్గం" లయన్స్‌క్లబ్

స్టార్ అఫ్ ద క్లబ్ అవార్డు అందుకుంటున్న పగడాల మల్లికార్జున



**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

లయన్స్‌క్లబ్ 316జె జిల్లాలో 2021-22 సంవత్సరంలో వివిధ లయన్స్ క్లబ్బులు చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి 4పిఎంజెఎఫ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ బి.వి.రవికుమార్ స్పాన్సర్ చేసిన అవార్డుల ప్రదానోత్సవంలో కళ్యాణదుర్గం లయన్స్‌క్లబ్ మూడు అవార్డులకు ఎంపికైంది. ఈ సందర్భంగా అదివారం నెల్లూరులోని వెంకటేశ్వరపురంలోని పినానికీ కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన అవార్డు ప్రదానోత్సవంలో పూర్వ లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ విజయకుమార్‌రాజు అవార్డులు అందజేసారు. స్టార్ అఫ్ ద క్లబ్ అవార్డుకు ఎంపికైన కళ్యాణదుర్గం పూర్వ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పగడాల మల్లికార్జున ఇంటర్నేషనల్ డైరెక్టర్ విజయకుమార్‌రాజు చేతుల మీదుగా అందుకున్నారు. అలాగే కళ్యాణదుర్గం లయన్స్‌క్లబ్ తరపున హాంగర్ అవార్డు,న్యూ లయన్స్‌క్లబ్ స్పాన్సర్ అవార్డును కూడా అందుకున్నారు.

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ



సన్మానం చేస్తున్న దృశ్యం

**అమరాపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మాజీ ఎంపిపి మీనాక్షి రామిరెడ్డి నివాసంలో ఆదివారం జరిగిన శ్రీ సత్యనారాయణస్వామి పూజా కార్యక్రమంలో టీడీపీ రా ష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా స్వామి వారి విశిష్టతను పూరోహితలు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమం నందు అమరాపురం మాజీ జెడ్పిటిసి నరసింహామూర్తి, టీడీపీ కన్వీనర్ శివరుద్రప్ప, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, టీడీపీ నాయకులు నాగోనిపల్లి మంజునాథ్, మాజీ ఎంపిటిసి ధనుంజయ్య, నాగరాజు, హేమావతి మురళీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మీనాక్షిరామిరెడ్డిలు విచ్చేసిన ముఖ్య నాయకులకు ఈసందర్భంగా సన్మానం చేశారు

## టీడీపీ నాయకురాలి కుటుంబాన్ని పారామర్శ



కుటుంబాన్ని పరామర్శించిన దృశ్యం

**అమరాపురం సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

మండల పరిధిలో పి. శివరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకురాలు నళినాక్షీ ఇంటిలో చోరి జరిగిన విషయం విధితమే. ఈ సందర్భంగా టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆదివారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా నాలుగు తులాల బంగారు. వెండి చోరికి గురైనట్లు ఆమె వివరించారు. తక్షణమే పోలీసు అధికారులు చోరికి పాల్పడిన వారిని అదుపులోకి తీసుకుని కఠినంగా శిక్షించాలని పోలీసు అధికారులకు మాజీ ఎమ్మెల్యే ఈరన్న సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వక్కలిగ సాధికర అధ్యక్షులు పాండురంగప్ప హిందూపురం రైతు సంఘం పార్లమెంటు కార్యదర్శి ఉగ్ర నరసింహప్ప, మాజీ ఎంపిపి సంతోష్, మాజీ సర్పంచ్ వీరన్న, ఈశ్వరప్ప, కెంచెప్ప, తాలుకా రైతు సంఘం కార్యదర్శి పరమేష్, మాజీ వైస్ ఎంపీపీ గోవిందప్ప, కెంచెప్ప, గుజ్జారప్ప తదితరులతోపాటు స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎస్‌ఎస్ లోతు పాతులు పుస్తకం విడుదల



పుస్తకాన్ని విడుదల చేస్తున్న దృశ్యం

**పెనుకొండ, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో ఆర్‌ఎస్‌ఎస్ లోతుపాతులు అనే పుస్తకాన్ని ఆదివారం విడుదల చేశారు. సాహితీ స్రశంతి కన్వీనర్ హరి మాట్లాడుతూ.. ఈ పుస్తకాన్ని తెలుగులో అనువాదం చేసిన అజయ్ వర్మ ఆలూరికి ప్రత్యేకమైన ధన్యవాదాలన్నారు. రచయిత ఆర్‌ఎస్‌ఎస్ నిజస్వరూపాన్ని సూక్ష్మంగా గమనించి ప్రజలముందుంచే ప్రయత్నం చేశారన్నారు. సమాజంలో ఉన ్న అభిప్రాయాలకు ఆర్‌ఎస్‌ఎస్ నిజస్వరూపానికి మధ్య ఉన్న తేడాను ప్రజలు అర్థం చేసుకోవడానికి ఈ పుస్తకం ఉపయోగపడుతుం దన్నారు. శివన్న మాట్లాడుతూ.. మతం మత్తు మందులాంటిదని అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రజల మనోబావాలతో చెలగాటం ఆడుతూ అధికారం కోసం మతాల మధ్య చిచ్చు పెడుతూ ఐక్యతను దెబ్బతీస్తోందన్నారు. కొగిర జయచంద్ర మాట్లాడుతూ.. బిజెపి 8 ఏళ్ల పాలనలో ధరల భారం, పన్నుల భారం పెంచి ప్రజల నడ్డి వరిచిందన్నారు. జీలాన్, ఇలియాజ్, సూరి, మల్లేష్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రమేష్, బాబావలి, మహబూబ్ భాషా, జాహుర్, ఖాజా, నవాజ్, అబుల్, రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి నాలెడ్జ్ హాబ్ భూములను రైతులకు ఇవ్వాల్సిందే

-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్

**పుట్టపర్తిటౌన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

పరిశ్రమలు స్థాపిస్తామని గతంలో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం సేకరించిన భూములను తిరిగి రైతులకు అప్పగించాలని లేని పక్షంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో ఆ పాఈర్ట జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా విలేకరులతో జగదీష్ మాట్లాడుతూ, వైఎస్ఆర్ ప్రభుత్వ హయాంలో లేపాక్షి హబ్ పేరిట 8500 ఎకరాల భూమిని కారుచౌకగా రైతులనుండి లాక్కున్నారని, పరిశ్రమలు పెడితే స్థానికంగా ఉద్యోగాలు వస్తాయని ఆనాడు రైతులు భూములు ఇస్తే 15 యేళ్ళు అయినా పరిశ్రమలు స్థాపించలేదన్నారు. ఆ భూములను తాకట్టు పెట్టి ప్రభుత్వం రూ.4 వేల కోట్లు బ్యాంకులో రుణం తీసుకున్నారని, ఇప్పుడు అవే భూములు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమీప బంధువులకు కట్టబెట్టాలని చూస్తున్నారన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిశ్రమలు స్థాపించకుంటే ఆ భూములు తిరిగి పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్‌తో ఈ నెల 12న జిల్లా వ్యాప్తంగా అన్ని తహశీల్దార్ కార్యాలయాల్లో తహశీల్దార్‌లకు వినతిపత్రాలు సమర్పిస్తామన్నారు. ఈ నెల 15న రైతులను సమీకరించి లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూముల వద్ద నిరసన దీక్షలు చేపడుతామన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటమయ్య, చేనేత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింక చలపతి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బయన్న, సిపిఐ నాయకులు ఆంజనేయులు, వేమనారాయణ, మధు, ఎఐఎస్‌ఎఫ్ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ చిన్నారి మృతి

**బెళుగుప్ప, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**



శిల్పాభాయ్ (ఫైల్ ఫోటో)

మండల పరిధిలో ఈనెల 6వ తేదిన రమణేపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కర్నూలు అసుపత్రిలో చికిత్స పొందుతున్న శిల్పాభాయ్ (7) అనే బాలిక మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన శిల్సా బాయ్ కూడా చికిత్స పొందుతూ మృతి చెందిందని తెలిపారు.

## మత్తు పదార్థాల నియంత్రణకు ఉద్యమిద్దాం

- గోడపత్రికలు విడుదల చేసిన ఏఎస్‌ఎఫ్ నాయకులు

**రాయదుర్గం టౌన్, సెప్టెంబర్ 10 ( ప్రభాతవార్త)**

తల్లి దండ్రులు ఎంతో కష్టపడి బిడ్డలను చదివించి వారి సరైన మార్గంలో ఉంచాలనే ఆలోచనలో ఉంటే మాదక ద్రవ్యాలు మత్తు పదార్థాల వినియోస్తూ యువత పెడదారి పట్టి మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని.. అలా కాకుండా మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు నియంత్రణ కోసం ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, విద్యాసంస్థలు యాజమాన్యాలు భాగస్వాములు కావాలని.. అలాగే మత్తు పదార్థాల నివారణ కోసం ప్రతే ్యక చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ తాలుకా ప్రధాన కార్యదర్శి కోట్రేష్, అధ్యక్షులు కుమార్‌నాయక్, ఆర్గనైజింగ్ కార్యదర్శి నవీన్‌కుమార్, ఏఐఎస్‌ఎఫ్ తాలుకా అధ్యక్షుడు అంజి ఏఐటియూసి దుర్గన్న, ఏఐవైఎఫ్ నాయకులు నాగరాజు రాయదుర్గం సిఐకు వినతి పత్రం అందజేసారు. ఈసందర్భంగా సిఐ శ్రీనివాసులు మాట్లాడుతూ మత్తు పదార్థాలు రవాణా చేయడం.. వాడటం చట్ట రీత్యా నేరమని మత్తు పదార్థాలు విక్రయించే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తు పదార్థాలు విక్రయిస్తున్న.. వాడుతున్నా పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సిఐ. శ్రీనివాసులు తెలిపారు. అనంతరం ఏఐఎస్‌ఎఫ్ నాయకులు మత్తు పదార్థాల నిర్మూలన పోస్టర్లను సిఐ సమక్షంలో విడుదల చేశారు.

## జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో పురం విద్యార్థి ప్రతిభ

**హిందూపురం టౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**



బి.హారేన్‌సాత్విక్

ఆదివారం ప్రకటించిన జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో హిందూపురం పట్టణానికి చెందిన బి.హారేన్‌సాత్విక్ ప్రతిభ చూపాడు. పట్టణంలోని ఎంజిఎం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న బిఎ లోక్‌నాథ్, కె.పద్మజల కుమారుడైన బి.హారేన్‌సాత్విక్ ఓపెన్ క్యాటగిరిలో 40వ ర్యాంకు, ఒబిసి క్యాటగిరిలో 6వర్యాంకు సాధించాడు. ఐఐటి ముంబాయిలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ చేయడమే విద్యార్థి లక్ష్యమన్నారు. బి.హారేన్‌సాత్విక్ ప్రతిభ చూపడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## సాగునీటి పంపును మరమ్మత్తు చేయించిన ఎంపిపి

**అగళి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**



మరమ్మత్తు చేయిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ముకడాంపల్లి, గొల్లహట్టి గ్రామానికి కోడిపల్లి చెరువు బోరు నుంచి నీరు సరఫరా జరిగేది. చెరువు నిండిన కారణంగా బోరు నీటిలో మునిగిపోయింది. ఫలితంగా ముకడాంపల్లి, గొల్లహట్టి గ్రామస్తులు తాగునీటికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన ఎంపిపి రేణుకా కామరాజు బోరు మరమ్మత్తు చేయించడతోపాటు అతను కూడా మరమ్మత్తులో పాల్గొని ఆ గ్రామ నీటి సమస్యను తీర్చారు.

## మైనార్టీల అభివృద్ధి వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

మైనార్టీల అభివృద్ధి వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యమని వైసీపీ మైనార్టీ ఉరవకొండ నాయకులు యం.జిలాన్‌బాషా పేర్కొన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ అక్టోబర్ 1 నుంచి వైఎస్ఆర్ షాది తోఫా ద్వారా పెళ్లి చేసుకునే ముస్లీం యువతులకు ఒక లక్ష రూపాయలు అందిస్తామని ప్రకటించడం హర్షణీయమంటూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థిక లోటు ఎదుర్కొంటుండగా సీయం గత ఎన్నికల్లో ముస్లీంలకు ఇచ్చిన హామీ మేరకు వైఎస్ఆర్ షాదీ తోఫా పథకం తీసుకొచ్చి ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించడం ముస్లీం మైనార్టీలపట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. ఆయన ముస్లీంలు రుణపడి ఉంటారని పేర్కొన్నారు.

## కృష్ణంరాజు మృతి బాధాకరం

**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

సినీ నటుడు, రాజకీయ వేత్తగా అటు సినీ రంగంలోనూ, ఇటు రాజకీయ నాయకుడుగా ప్రజాసేవలోనూ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న ప్రజల హృదయాల్లో చోటు సంపాదించుకున్న కృష్ణంరాజు అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని, అయన అత్మకు శాంతి కలగాలని, అయన లేనిలోటు తీర్చలేనిదని పలువురు వ్యక్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వినియోగదారుల సంఘం ప్రతినిధులు చల్లా కిశోర్, రాజశేఖర్‌చౌదరి, జర్నలిస్టు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగప్రసాద్, గురజాయ అధ్యయన కేంద్రం సభ్యులు మల్లికార్జున, విజయకృష్ణ, మల్లికార్జునబాబు తదితరులు రెండు నిమిషాలు మౌనం పాటించి, సంతాపం ప్రకటించి నివాళులర్పించారు.

## వాల్మీకి జయంతికి సెలవు ప్రకటించండి

**అగళి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

వాల్మీకి జయంతి రోజున సెలవు ప్రకటించాలని అంతరాష్ట్ర వాల్మీకి నాయకులు మంజునాథ్ డిమాండ్ చేశారు. ఆది కవి వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించి లోక కళ్యాణార్థం రాశారని, అలాంటి మహానుభావుని జయంతి రోజున సెలవు ప్రకటించాలని కోరారు. పక్కన కర్ణాటక రాష్ట్రంలో 15 ఏళ్ల క్రితమే వాల్మీకి జయంతి రోజును సెలవు దినంగా ప్రకటించారని, తాము కూడా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఇంత వరకు స్పందించ లేదని, అదే విధంగా వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలోకి చేర్పించాలని మంజునాథ్ కోరారు. వాల్మీకి జయంతికి సెలవు ప్రకటించడం, ఎస్టీ జాబితాలోకి చేర్పించడానికి ప్రభుత్వం సహకరించాలని కోరారు.

## మండల సమాఖ్య నూతన కార్యవర్గం ఎంపిక

**అగళి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

వెలుగు, ఐకెపి, డిఆర్‌డిఏ సంగ సభ్యుల ఎంపిక ప్రతి రెండేళ్లకోసారి జరుగుతుంది. అందులో భాగంగా అగళి డిఆర్‌డిఏ కార్యాలయంలో సమాఖ్య ఎన్నిక జరిగింది. మండల మహిళా సమాఖ్య అధ్యక్షులుగా మంజుళ దొక్కలపల్లి, కార్యదర్శిగా సత్యభామ మధూడి, కోశాధికారిగా పంకజ (పి.బ్యాడిగెర), ఉపాధ్యక్షురాలిగా వనజాక్షి (నర్సాంబూది), ఉప కార్యదర్శిగా యశోధమ్మ (అగళి)లను నూతన మహిళా సంఘ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు ఏపిఎం సురేష్ తెలిపారు. వీరు రెండేళ్లపాటు పదవీ కాలంలో ఉంటారని తెలిపారు.

## ఘనంగా మహాలయ పౌర్ణమి వేడుకలు

**ఉరవకొండ, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

మహాలయ పౌర్ణమి వేడుకలు ఆదివారం ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. శనివారం అర్థరాత్రి మోదలు పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లోని వీధుల్లో ప్రజలు పొట్టేళ్లు, గొర్రెలు, మేకలను కోసుకొని రాత్రికిరాత్రే వండుకొని ఆరగించారు. పౌర్ణమి సందర్భంగా పట్టణ, వివిద గ్రామాల్లోని ఆలయాల్లో పూజలు జరుగగా సాంప్రదాయం ప్రకారం జోక్‌మార్క్‌ను ఊరేగించి అనంతరం ఎండిన కుంటల్లో వదిలేసి వచ్చారు. ఇలా చేయడంవల్ల సకాలంలో సంవృద్ధిగా వర్షాలు కురుస్తాయని ప్రజల నమ్మకం.

